


RNI TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక




పబ్లిష్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్. సంపుటి : 01, సంచిక : 04 ఎడిటర్ : పెనగొండ సతీష్, ఆదివారం 03-08-2025 పేజీలు 08. వేల 05రూ.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్



**న్యూఢిల్లీ,ఆకాంక్ష న్యూస్** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికలో

మిగతా 2లో

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం



2లో

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

- దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం
- అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం
- పథకం ప్రారంభించాక రైతులతో సిఎం చంద్రబాబు ముచ్చట్లు



ఒంగోలు,ఆకాంక్ష న్యూస్

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము.

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



2లో



## యువత పెడదోవపట్టకుండా
# క్రీడల్లో ప్రోత్సాహం

ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

- ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ
- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్2 **ఆకాంక్ష న్యూస్** ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు

మిగతా 2లో

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి
- కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్



హైదరాబాద్**ఆకాంక్ష న్యూస్**

రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన

మిగతా 2లో

## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

- ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే
- ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు
- కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ

- మిగతా 2లో పేజీలో



## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

హైదరాబాద్,ఆగస్ట్2 మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

హైదరాబాద్,ఆగస్ట్2:పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు-లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్



రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు.ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు.

భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు.

ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం




(మొదటి పేజి (తరువాయి)

సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు.మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు.చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ ప్యార్టర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

(మొదటి పేజి (తరువాయి)

మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటిం చారు. సంక్షేమం, అభివృద్ధి



కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. . ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయ పాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

## అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

బెంగళూరు,ఆగస్ట్2 ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది.

## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

న్యూఢిల్లీ,ఆగస్ట్2 దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు.

# మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు



వారణాసి,ఆగస్ట్2భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చు కోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ





నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## రాష్ట్ర అధ్యక్షుల పర్యటన నేపథ్యంలో గోదావరిఖనిలో బీజేపీ సమీక్షా సమావేశం



గోదావరిఖని

ఆగస్టు 5, 6 తేదీల్లో జరుగనున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను ముందుగా చూసుకుంటూ గోదావరిఖనిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శుక్రవారం నాడు మార్కండేయ కాలనీలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగింది.సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రాష్ట్ర స్థాయి నాయకుల పర్యటనను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలాన్ని మరింత పెంచే అవకాశం ఉంది. అందుకే ప్రతి బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిల నేతలు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ఆతిథ్య నిర్వాహణ, కార్యకర్తల చురుకుదనం తదితర అంశాలపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సంధ్యారాణి కోరారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ఐత పవన్, బోడకుంటి సుభాష్, ఉరగొండ అపర్ణ, గుండబోయిన భూమన్న, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, అలాగే సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, తడగొండ నరసన్న, మచ్చ విశ్వాస్, ఈదునూరి చిరంజీవి, సిలువేరు అంజి, గర్వందుల అభి, అందె రాజకుమార్ చారి, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, సంతోష్, బంగారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి...

### నాంపల్లి కోర్టు కీలక ఆదేశం...



హైదరాబాద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) వేసిన పరువునష్టం దావా కేసులో రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు పరిశీలనలో ప్రాథమిక సాక్ష్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ, 2025 ఆగస్టు 21 లోపు కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని పోలీసులకు ఆదేశించింది. కేటీఆర్ తరఫు న్యాయవాది వాదనల మేరకు, కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కోర్టు ఎదుట వినిపించిన వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ఫిర్యాదు, సాక్ష్యాల వాంగ్మూలాలు, డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం ఈ తీర్పు వెల్లడించింది.ఈ కేసులో తదుపరి పరిణామాలపై రాజకీయ వర్గాలు, ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## హైదరాబాద్ రాచకొండలో విషాదం...

### భర్త వేధింపులతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :

రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో శనివారం ఒక విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న మనీషా (28) భర్త వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడింది.వివరాల్లోకి వెళితే, వారం రోజుల క్రితం మనీషా పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు, చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శనివారం ఆమె మృతి చెందింది.భర్త వేధింపులే ఈ ఘటనకు కారణమని ఆరోపిస్తూ మనీషా కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భర్తపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## యువతను క్రీడల వైపు మళ్ళిస్తున్నాం

### అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం

### మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి





హైదరాబాద్,ఆగస్ట్2:యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ ,అంతర్జా తీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్‌క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు.

ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, ఊఆఊ వైస్ ఛైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

### తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ



పాట్నా,ఆగస్ట్2బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబం ధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య....

సూర్యాపేట

ప్రేమ విఫలమై మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బోడబండ్లగూడెంలో బుధవారం చోటు చేసుకుంది. మృతుడిని ఖమ్మం జిల్లాకు చెందిన ఏపూరి ప్రవీణ్ (28)గా పోలీసులు గుర్తించారు.వివరాల్లోకి వెళితే.. ప్రవీణ్ గత ఐదేళ్లుగా ఖమ్మం జిల్లాకు చెందిన ఓ యువతితో ప్రేమ సంబంధం కొనసాగిస్తున్నాడు. అయితే ఇటీవల ఆ యువతి వేరే వ్యక్తితో తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్నట్టు తెలిసింది. అనంతరం ఆమె తన ఫోన్‌లో ప్రవీణ్ నంబరును బ్లాక్ చేయడంతో అతడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.

ఆత్మహత్యకు దిగిన ప్రవీణ్ బుధవారం బోడబండ్లగూడెంలోని తన నివాసంలో గడ్డి మందు సేవించాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ అతడు మరణించాడు.పరిస్థితి వివరాలు తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రవీణ్ మృతిపై కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన




మంచిర్యాల జిల్లా(ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న బీసీ వర్గానికి సంబంధించిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీ వర్గానికి అనేక హామీలతో కూడిన మేనిఫెస్టోను ప్రకటించి, బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఒక్క హామీపై కూడా చర్యలు చేపట్టకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధత కలిగించి అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిందని, ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిందని, చిరు వ్యాపారులకు, విద్యార్థుల ఉన్నత విద్య కోసం వడ్డీ లేని రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చిందని నేతలు గుర్తుచేశారు. అదే విధంగా బీసీ కార్పొరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణతో పాటు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ ఐక్యత భవనాలు నిర్మిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను ఇప్పటి వరకు పూర్తిగా విస్మరించడం విచారక రమన్నారు.ఇప్పటికైనా ఈ హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టే వైఖరిని కొనసాగిస్తే, బీసీ సమాజం దాన్ని తగిన శిక్ష ఇస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర %దీజజీూజ% నాయకులు గజెల్లి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి శాఖపురం భీమసేన్, ఏదునూరు రమేష్, కీర్తి బిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, రంగు అశోక్, గుండా రాజమల్లు, వేముల అశోక్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్, జక్కం పూర్ణచందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ నుంచి లభించే అన్ని ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూస్తాం...

## మందమర్రి గనిలో కార్మిక మృతి ఘటనపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



మంచిర్యాల జిల్లా(ఆకాంక్ష న్యూస్)
మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా %ఖఖ%-5 గనిలో నిన్న రాత్రి రెండవ షిఫ్ట్ సమయంలో చోటు చేసుకున్న భూకుల్ల కారణంగా యాక్టింగ్ ఎస్డీయెల్ కార్మికుడు రాసపెల్లి శ్రావణ్ కుమార్ (27) మృతి చెందిన సంఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన శ్రావణ్ కుమార్ భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, శ్రావణ్ కుమార్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్న మాటను మంత్రి హామీ ఇచ్చారు.మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు, సింగరేణి సంస్థ నుంచి లభించే అన్ని ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూస్తాం" అని మంత్రి తెలిపారు.కాగా మంత్రి వివేక్ వెంకటస్వామి %ఖఖ%-5 గనిలోకి స్వయంగా వెళ్లి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ రక్షణ ఏర్పాట్లు ఎలా ఉన్నాయన్న అంశాన్ని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి జీఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికుల రక్షణతో కూడిన ఉత్పత్తి జరగాలని, ప్రాణాలు కాపాడటమే మొదటి లక్ష్యంగా అధికారులు పని చేయాలి. లాభాలకంటే కార్మికుల ప్రాణాలే మిన్న" అని మంత్రి స్పష్టం చేశారు.గని బయట కార్మికులతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని హామీ ఇచ్చిన మంత్రి, త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సింగరేణి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ ఘటనపై సింగరేణి యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది పరిశీలనీయమవుతోంది. కార్మిక సంఘాలు, శ్రామికుల రక్షణపై పునరాలోచన జరిగే అవకాశం కనిపిస్తోంది.

# వేతనాలు చెల్లించాలని విధులను బహిష్కరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు....



ఆదిలాబాద్(ఆకాంక్ష న్యూస్) : ఆదిలా బాద్ జిల్లా నార్నూర్ మండలంలోని తెలం గాణ ఆదర్శ పాఠశాల ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరిం చారు. ఈ మేరకు వారు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు.ఉద్యోగులు ఆడే మహేందర్, సుద్దోధన్, సాయినాథ్, లాలూజి మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వేతనాలు లభించక కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు. చాలీచాలని జీతాలతో పని చేయడం సాధ్యపడడం లేదని, వేతనాలు లేకపోవడమే విధులను బహిష్కరించడానికి కారణమన్నారు. వేతనాల చెల్లింపులో సంబంధిత శాఖలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఉద్యోగులు ఆరోపించారు. వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు విడుదల చేయాలని, లేకపోతే తమ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బొగ్గు రవాణా నిలిపివేతతో ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉద్యోగా వకాశాలు కల్పించాలి...

## ఐఎఫ్‌టీయూ, ఎస్‌సీసీడబ్ల్యూయూ, ఆటో ఫెడరేషన్ నేతల డిమాండ్



ఇల్లెందు(ఆకాంక్ష న్యూస్) : ఇల్లెందు సీహెచ్‌సీలో పని కోల్పో యిన కార్మికులకు తిరిగి ఉపాధి కల్పించాలని భారత్ కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో %� 6% మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఇల్లెందులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన సంఘం ఏరియా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కేఓసి (కొత్తగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్) నుంచి బొగ్గు నాణ్యత లేదనే కారణంతో రవాణా నిలిపివేయడంతో ట్రాన్స్‌పోర్ట్, రైల్వే వ్యాగన్ల కార్యకలాపాలు నిలిచి పోయాయని, వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అనేక మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో సింగరేణి అధికారులు, ప్రభుత్వ ప్రజాప్రతినిధులు మాత్రం బాధ్యత లేకుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. వెంటనే ఇల్లెందు సీహెచ్‌సీ పరిధిలో పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించకుంటే ఉద్యమం ముదురుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో అనేక కార్మిక నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన పెంట రాజేష్...



గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సభ్యుడు దస్తగిరి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనకు ఆర్థికంగా తోడ్పడు అందిస్తూ తెలంగాణ జాగృతి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెంట రాజేష్ మానవత్వం చాటారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో దస్తగిరిని కలిసి ఆయన ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని ?5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పెంట రాజేష్ మాట్లాడుతూ, "మీడియా సోదరులు మన సమాజానికి అద్దంలాంటి వార%అఱ% పేర్కొన్నారు. వారు ఎదుర్కొంటున్న కష్టకాలంలో మన అందరం తోడుగా ఉండాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మానవీయ విలువలకు ప్రతిబింబంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా దస్తగిరి కూడా తనను ఆదుకున్న రాజేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్య విలువలతో కూడిన స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తుందని స్థానిక జర్నలిస్టులు ప్రశంసిస్తున్నారు.

# మేడిపల్లి గనిని సందర్శించిన TGNPDCL చైర్మన్ వరుణ్ రెడ్డి ఐఏఎస్



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
పెద్దపల్లి జిల్లా మేడిపల్లి ఉపరితల గనిని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (%ు+చీూణజూ%) చైర్మన్ %ఘ% మేనేజింగ్ డైరెక్టర్ (%జవీణ%) కర్నాటి వరుణ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మేడిపల్లి గనిలో ప్రతిపాదిత "పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. అర్జీ-1 ఏరియా జీఎం శ్రీ డి. లలిత్ కుమార్ తో కలిసి గని వ్యూపాయింట్‌ను సందర్శించి, ప్రాజెక్ట్ మ్యాపులను పరిశీలించారు.పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన భౌగోళిక పరిస్థితులు, ఉత్పత్తి అయ్యే విద్యుత్, ఆ విద్యుత్‌ను తరలించే విధానం, ఖర్చు వ్యయాలు మరియు గ్రిడ్ కనెక్టివిటీపై అధికారులు సమగ్రంగా వివరణ ఇచ్చారు.ఈ సందర్శనలో ఎస్.ఓ.టు జీఎం ఆంజనేయ ప్రసాద్, ఏరియా ఇంజినీర్ ఇన్‌ఛార్జ్ జితేందర్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్, టీజీఎన్ పీడీసీఎల్ అధికారులు వి.గంగాధర్ (ఎస్.ఈ. ఆపరేషన్, పెద్దపల్లి), వెంకటేశ్వర్లు ఏడీఈ ఆపరేషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ వల్ల ఎత్తిపోతల పథకం ప్రారంభించలేకపోయాం....



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : రామగుండం నియోజకవర్గ రైతుల కోసం రూపొందించిన ఎత్తిపోతల పథకాన్ని ఎన్నికల కోడ్ వల్ల అధికారికంగా ప్రారంభించలేకపోయామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. మేము ప్రారంభించిన పథకాన్ని కాంగ్రెస్ నేతలు తాము ప్రారంభించినట్లు ప్రజల్లోకి పేర్కొనడం సిగ్గుచేటుగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎల్లంపల్లి వద్ద గోదావరి నదిపై నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇక్కడి రైతులకు నీటి బదులు అరిగోస పెట్టిందని విమర్శించారు. రైతులు ఎక్కడో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిపైనే ఆధారపడే పరిస్థితిని కాంగ్రెస్ సృష్టించిందని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2017 డిసెంబరులో రామగుండం రైతుల కోసం రూ.72 కోట్లు మంజూరు చేసి ఎత్తిపోతల పథకానికి భూమిపూజను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా 2018 ఫిబ్రవరి 27న ముర్మూర్ గ్రామంలో నిర్వహించారని గుర్తు చేశారు. ఏడాదిలోగా పనులు పూర్తయ్యేలా సీఎం ఆదేశించినప్పటికీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఆలస్యమయ్యాయన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే పథకం పనులన్నీ పూర్తి చేశామని తెలిపారు. కుక్కలగూడూర్ రైతులను అడిగితే పథకం పురోగతిపై స్పష్టంగా చెబతారని, ఇప్పటికే పైపుల వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు..ప్రజలందరూ ఈ పరిణామాలను గమనిస్తున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో గుణపాఠం చెప్తారని కోరుకంటి చందర్ హెచ్చరించారు.

# బ్రాహ్మణపల్లిలో పీఎం కిసాన్ 20వ విడత నిధుల విడుదల కార్యక్రమం...

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ చేతుల మీదుగా నిధుల విడుదల



పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతు వేదికలో రామగిరి కృషి విజ్ఞాన్ కేంద్రం (%ఖఎఖ%) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ-ఖ×ూూచీ%) పథకం 20వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నిధులు విడుదల చేయగా, ఆ కార్యక్రమాన్ని అక్కడ ప్రత్యక్ష ప్రసారంగా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భక్తి శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, కేవీకే రామగిరి శాస్త్రవేత్తలు మరియు కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, మండల వ్యవసాయ అధికారి అలివేణి, అలాగే పెద్దపల్లి మండలం ఆరు క్లస్టర్ల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినయ్, సువర్చల, పూర్ణచందర్, రచన, కల్పన, ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతు సోదరులు హాజరై ప్రధాని ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధిపొందుతున్న రైతులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కుబేర కవర్ సాంగ్ యూట్యూబ్ ఛానల్ ప్రజాధరణకు ఘన సన్మానం....



ఓదెల. పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : ప్రముఖంగా ప్రజాధరణ పొందిన కుబేర కవర్ సాంగ్ యూట్యూబ్ వీడియోలో భాగంగా పాటలో నటించిన కళాకారులకు ఘన సన్మానం జరిగింది. ఓదెల మండల కేంద్రంలోని రంగుల దుకాణం సెంటర్ వద్ద గ్రామ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాటలో నటించిన కడవేర్గుల రమేష్, చైల్డ్ ఆర్టిస్ట్ అభిజిత్, సాంగ్ నిర్మాత, ఎడిటర్ శ్రీరామోజు శ్రీనివాస్, డీఓపీ తోట శ్రీనివాసు లకు శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ శ్రీనివాస్, డాక్టర్ భీష్మ చారి నేత, క్యాతం వెంకటేశ్వర్లు, మెడికల్ రాజేంద్రప్రసాద్, నాగభూషణం, బూర రామచంద్రం, కుమార్, తాడికొండ సత్యం, ఆరకాల సదానందం, సింగం సోడాల రాజేందర్, గోపతి తిరుపతి, డాక్టర్ మాటేటి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ అభినందన కార్యక్రమం స్థానికంగా హర్షం కలిగించింది. యూట్యూబ్ లో ప్రజల ఆదరణతో ఈ కవర్ సాంగ్ మంచి గుర్తింపు పొందినందుకు సన్మానితులందరికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన...

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మెప్మా ఆర్‌పీలకు రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణశ్రీ పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ, "రక్త, నేత్ర, అవయవ, శరీర దానాలు సమాజ పట్ల మన బాధ్యతను చాటే మహత్తర కార్యాలు. ఇటీవలి కాలంలో రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. సదాశయ ఫౌండేషన్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నాం," అని తెలిపారు. అలాగే, ఆర్‌పీలు తాము పాల్గొనే ఎస్‌హెచ్‌జీ, ఎస్ఎల్ఎఫ్ సమావేశాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, "జీవించేటప్పుడే తల్లిపాలు, రక్తం, కాలేయం, క్లోమం, వెంట్రుకలు, చర్మం వంటి అవయవాలను దానం చేయవచ్చు. మరణానంతరం నేత్రాలు, ఇతర అవయవాలు దానం చేయడం ద్వారా అనేక మందికి పునర్జీవం కల్పించవచ్చు అని



అన్నారు. రక్తదానం పై అపోహలు తొలగించుకుని ప్రతి ఏడాది కనీసం నాలుగుసార్లు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు పుట్టిన 30 నిమిషాల లోపే ఇవ్వడం వల్ల శిశువులకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్ఎంఓ దండె రాజు మాట్లాడుతూ శరీర దానం వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. వైద్య విద్యార్థులు దానమయ్యే శరీరాన్ని దైవ స్వరూపంగా భావిస్తారని అన్నారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు మాట్లాడుతూ, "అవయవ దానం పునర్జన్మ నిస్తుందని భావించాలి. నేత్ర, అవయవ, శరీర దానం చేయాలనుకునే వారు ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదిస్తే అవసరమైన సమాచారం అందించి నమోదు చేయబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవయవ దానానికి అంగీకరించిన మెప్మా సీఓ శమతకమణి, నేత్ర దానం చేసి రెండు మందికి కాంతి ప్రసాదించిన మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి విజయ్‌లను అదనపు కలెక్టర్ అరుణశ్రీ చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం





అందించి శాలువాలతో సత్కరించింది. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, మెప్మా టీఎంసీ మౌనిక, మెప్మా ఆర్‌పీలు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది గౌతమి నగర్‌లో ఇంటింటికీ తిరిగి తడి-పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు. అలాగే, ఆస్తి పన్ను మదింపు కోసం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్ రావు ఆధ్వర్యంలో కొత్త ఇళ్ల కొలతలు నమోదు చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 72గంటల నిరాహార దీక్ష...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ జాగృతి యునైటెడ్ ఫోరం ఫ్రంట్ సంయుక్తంగా ఈనెల 4 5 6 తేదీలలో ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను హైదరాబాదులోని వద్ద చేపట్టనున్నట్లు తెలంగాణ జాగృతి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్ తెలిపారు ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్లు కల్పించి కేంద్రంతో బిల్లు ఆమోదం తెలపాలని ఆయన అన్నారు అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఎన్నికల్లో ప్రత్యేకంగా మహిళా రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు దీనిని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో 72 గంటల నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు తెలంగాణ పోరాట స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఈ దీక్షకు అన్ని వర్గాల ప్రజలు నాయకులు మేధావులు మద్దతు తెలపాలని ఆయన కోరారు

# యువకుడి ఆత్మహత్య...


గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :
గోదావరిఖని నగరంలోని జ్యోతి నగర్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివాసం ఉండే బండారి రాకేష్ (30) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాకేష్ గతంలో ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడి మానసికంగా కుంగిపోయినట్టు తెలిసింది. అదనంగా, ఏడాది క్రితం తన చెల్లి పెళ్లి ఒక్కసారిగా ఆగిపోవడంతో మరింత మానసికంగా బాధపడుతూ తన కుటుంబ సభ్యులతో నిరుత్సాహంగా ఉంటున్నాడు. నిన్న రాత్రి ఇంట్లో ఉన్నవారంతా నిద్రలో ఉన్న సమయంలో, ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకుని రాకేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం వరకు గమనించని కుటుంబ సభ్యులు అతడిని ఉరికి వేలాడుతున్న స్థితిలో చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి తండ్రి భద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

# విద్యార్థులకు వ్యవసాయ అనుభవం కల్పించిన కృష్ణవేణి పాఠశాల....

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో శనివారం క్షేత్ర పర్యటన (ఫీల్డ్ ట్రిప్) నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్కూల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక రైతులు సంఘీభావం ప్రకటించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీమతి శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో విద్యార్థులు సమీపంలోని మేడిపల్లి సెంటర్ వద్ద ఉన్న వ్యవసాయ భూమికి తీసుకెళ్లబడ్డారు. అక్కడ విద్యార్థులు "నారు నాటు" అనే సంప్రదాయ వ్యవసాయ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. రైతుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్వయంగా మట్టిలో అడుగుపెట్టి నారు నాటే పనిలో పాల్గొన్నారు. ఈ అనుభవం ద్వారా పిల్లలు వ్యవసాయ పద్ధతుల పట్ల ఆసక్తి చూపించడమే కాక, గ్రామీణ జీవన విధానాన్ని దగ్గరగా అర్థం చేసుకున్నారు. ప్రకృతితో మమేకమయ్యే గ్రామీణ జీవన శైలిపై విద్యార్థులు విశేషంగా స్పందించారు. పచ్చని పొలాలు, మట్టి వాసన, రైతుల కృషి %-% ఇవన్నీ పిల్లలకు ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేశాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "పుస్తకాల పాఠ్యాంశాలతో పాటు చేతి పనిలో భాగంగా పిల్లలకు ప్రాక్టికల్ అనుభవాలు









కల్పించడమే నిజమైన విద్య," అని చెప్పారు. "ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో రైతుల పట్ల గౌరవం పెంచడమే కాక, ప్రకృతిని ప్రేమించే దృక్పథాన్ని అభివృద్ధి చేస్తాయి" అని పేర్కొన్నారు. స్కూల్ టీచర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర వహించారు. చివరిలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, వ్యవసాయ రంగం పట్ల కలిగిన అర్థం, గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, రైతులు, తల్లిదండ్రులు కూడా ఈ విధమైన కార్యక్రమా లకు మద్దతు ఇవ్వాలని అభిప్రాయ పడ్డారు. పిల్లల్లో భవిష్యత్తు దిశగా గ్రామీణ మూల్యాలు, సంప్రదాయాల విలువలను నాటాల్సిన అవసరం ఉందని సూచించారు. కృష్ణవేణి స్కూల్ తీసుకున్న ఈ వినూత్న ప్రయోగం నూతన విద్యా ప్రయాణానికి మార్గం వేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రజల గుండెల్లో 'గుడిసెల వెంకటస్వామి'గా స్థానం సంపాదించాను

- **నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం...**
- **మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘనంగా స్వాగతం పలికిన కుల సంఘాలు, కాంగ్రెస్ నాయకులు**

పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్ లో శుక్రవారం కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మాన సభ జరిగింది. వివిధ సంఘాల నాయకులు, పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో విశేషంగా పాల్గొన్నారు. ఒగ్గు డోలు, ఆదివాసి నృత్యాలు, డీజే పాటలతో టపాసులు పేల్చుతూ స్థానికులు మంత్రికి ఉత్సాహంగా స్వాగతం పలికారు. పెద్దపల్లి కామన్ సెంటర్ నుంచి ఎంబి గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ %-% ప్రజల సేవే తన లక్ష్యమని తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం. అందుకే ప్రజల గుండెల్లో 'గుడిసెల వెంకటస్వామి'గా స్థానం సంపాదించానని" వ్యాఖ్యానించారు.



హైదరాబాద్‌లో 70 వేల ఇండ్లను నిరుపేదలకు అందజేసిన ఘనత తండ్రి కాక వెంకటస్వామి దని చెప్పారు. సింగరేణి సంస్థ %దీఖీ=×% లోకి వెళ్లినప్పుడు 400 కోట్ల రూపా యలు ఇప్పించి సంస్థను రక్షించడంలో తన తండ్రి పాత్రను గుర్తుచేశారు. కార్మికుల పట్ల కాక కుటుంబం చూపిన కృషి వల్ల దేశవ్యాప్తంగా కార్మికులకు పెన్షన్ విధానం అమలైందన్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో తనకు మంత్రి పదవి ఇచ్చే ఆఫర్ వచ్చినప్పటికీ, ఉద్యమం విజయవంతం కావడానికే తాను అంకితమైపోయినట్లు వివరించారు. ఉద్యమంలో అమరులైన 300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తుచేశారు. పెద్దపల్లి ఎంపీగా ఉన్న సమయంలో జిల్లాలో రూ.700 కోట్లతో త్రాగునీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీలు పరిష్కరించామన్నారు. మూతపడిన రామగుండం ఆర్ ఎఫ్ సీ ఎల్ ని తిరిగి



ప్రారంభించేందుకు కేంద్రాన్ని ఒప్పించేందుకు తాను తీవ్రంగా కృషి చేశానని వెల్లడించారు. ఇసుక మాఫియా నిర్మూలనకు మంత్రిగా చర్యలు తీసుకున్నట్లు, అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. రైల్వే హాల్టింగ్ లు పెంచడంలో రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాల ప్రయాణికుల కష్టాల నివారణలో తన పాత్ర ఉందన్నారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంపు కోసం ఎంపీ వంశీ కృషి చేస్తున్నారని తెలిపారు. గడ్డం ఫ్యామిలీ అంటే అవినీతి అని ఎవరూ అనలేరు. మేము చేయదలచినది సేవ మాత్రమే. ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకు ంటున్నాను" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై నిరంతర నిఘా కొనసాగుతుంది....

## సీఐ ఇంద్రసేనా రెడ్డి

### పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి... ఐదుగురు అరెస్టు

గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ అధికారులు పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అశోక్ నగర్‌లోని ఓ ఇంట్లో పేకాట జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంపై స్పందించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నేతృత్వంలో ఈ దాడిని నిర్వహించారు. దాడిలో పేకాట నిర్వహిస్తున్న షేక్ షఫీయుద్దీన్‌తో పాటు, మరో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.12,300 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులు షేక్ షఫీయుద్దీన్ (అశోక్ నగర్), మదర్ షైరా?న్ (అశోక్ నగర్), మదర్ జాకీర్ (హనుమాన్ నగర్), రామగిరి రాయలింగయ్య (పెద్దంపేట గ్రామం, రామగిరి మండలం), తోటపల్లి అక్షయ్ (గాంధీనగర్)గా గుర్తించారు. పేకాట స్థావరాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# నకిలీ హాజరుపై కఠిన చర్యలు...

### 9 పంచాయితీ కార్యదర్శులకు సస్పెన్షన్, 6 ఎంపీవోలకు షోకాజ్ నోటీసులు....

యాదాద్రి భువనగిరి జిల్లా(ఆకాంక్ష న్యూస్) :
యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ విధులను తూచ తప్పకుండా నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉద్యోగుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు కఠినంగా స్పందించారు. నకిలీ హాజరు నమోదు చేసిన తొమ్మిది మంది పంచాయితీ కార్యదర్శులను ఆయన తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్టు తెలిపారు. వారు విధుల్లో భాగంగా ప్రతిరోజూ %ఖూ=% యాప్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉండగా, హాజరు నమోదు చేసి విధుల్లో నిబద్ధత లేని ధోరణి చూపారని జిల్లా కలెక్టర్ మండిపడ్డారు.
ఈ వ్యవహారంపై విచారణ చేపట్టి ప్రాథమికంగా తప్పు తేలడంతో సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. అలాగే, ఈ పంచాయితీ కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించాల్సిన బాధ్యత కలిగిన ఆరుగురు మండల పంచాయితీ అధికారులు (ఎంపీవోలు) పైనా కలెక్టర్ వేటు వేశారు. పర్యవేక్షణలో తీవ్ర నిర్లక్ష్యం కారణంగా వారి వద్ద నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ చర్యలతో జిల్లా అధికార యంత్రాంగంలో హడావుడి నెలకొంది. ప్రభుత్వ విధులు క్రమశిక్షణతో నిర్వహించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

## సంపాదకీయం

# ఎదురుదాడితో... అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్‌ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్ధయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది.ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ
మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్‌ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్‌ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్‌ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్‌ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది.

# రైతలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

## రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం
## వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు




ఒంగోలు,ఆగస్ట్2 రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాలతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద వినూత్నంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతుల చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాయి. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు- ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు- వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు- చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారం లోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోందన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్

**● - డెడ్ ఎకానమి అంటూ చేసిన ప్రకటపై ● ఎఐ దిమ్మతిరిగే సమాధనం**
**● భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**




న్యూయార్క్,ఆగస్ట్2 ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి.భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి.
భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' –జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుం దనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోన న్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

అమరావతి,ఆగస్ట్2ఎ అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు.

# చౌటుప్పల్‌లో రోడ్డు ప్రమాదం

## ఆటోను ఢీకొన్న లారీ, ఇద్దరికి తీవ్రగాయాలు...

యాదాద్రి భువనగిరి జిల్లా(ఆకాంక్ష న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హోలియా నుండి ఇబ్రహీంపట్నం బోనాల పండుగకు బయలుదేరిన ప్రయాణికులతో వెళు తున్న ఆటోను ఓ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరికొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి.ఆటోలో మొత్తం 16 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలించినట్టు తెలుస్తోంది.ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి సమాచారం కోసం పరిశీలన కొనసాగుతోంది.ఈ ఘటన పట్ల ప్రజల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. పండుగ సమయంలో రోడ్డు భద్రత పై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




## ఆర్బీఐ తాజా ప్రకటన.. రూ. 2,000 నోట్లు మీ దగ్గరున్నాయా?




2023, మే 19న రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటూ నిర్ణయం తీసుకుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%). దీంతో రూ.2000 నోట్ల చెలామణీ ఆగిపోయింది. ఈ మేరకు తమ దగ్గరున్న రూ.2వేల నోట్లను బ్యాంకుల్లో జమ చేసేశారు ప్రజలు. అయితే, ఈ పెద్ద నోట్లు రద్దయి ఇప్పటికీ రెండేళ్లకు పైగా గడిచినా ఇంకా చాలా నోట్లు ప్రజల దగ్గర ఉన్నాయి. అవి ఎంత మొత్తమంటే, ఏకంగా రూ.6,017 కోట్లు విలువైన రూ.2 వేల కరెన్సీ నోట్లు. ఇంత పెద్దమొత్తంలో రెండు వేల రూపాయల నోట్లు ఇంకా ప్రజల దగ్గర ఉన్నాయని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించిన తాజాగా వెల్లడించింది. రెండు వేల రూపాయల నోట్ల రద్దు సమయంలో మార్కెట్లో రూ.3.56 లక్షల కోట్లు విలువైన రెండు వేల నోట్లు ఉండగా(6,017 కోట్ల విలువైన నోట్లు మినహా) క్రమంగా అవి బ్యాంకింగ్ వ్యవస్థలోకి తిరిగి వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ముద్రించిన మొత్తం రూ.2వేల నోట్లలో ఇప్పటివరకూ 98.31 శాతం నోట్లు తిరిగి బ్యాంకులకు వచ్చాయని ఆర్బీఐ స్పష్టం చేసింది.

# వేగం తగ్గిన వాహనం





న్యూఢిల్లీ: జూలై నెలలో ప్యాసింజర్ వాహన టోకు విక్రయాలు మందగించాయి. దేశంలో అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకీ ఇండియా విక్రయాల్లో వార్షిక ప్రాతిపదికన స్వల్ప పెరుగుదల నమోదు కాగా.. టాటా మోటార్స్, హ్యుండయ్ మోటార్ అమ్మకాలు మాత్రం తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా సేల్స్ మాత్రం వరుసగా రెండంకెల, ఏక అంకె వృద్ధిని నమోదు చేయగలిగాయి. గత ఏడాది జూలైలో మారుతి సుజుకీ దేశీయ విక్రయాలు 1,37,463 యూనిట్లుగా ఉండగా.. ఈ ఏడాది జూలైలో అమ్మకాలు 1,37,776 యూనిట్లకు పెరిగాయి. ఈ జూలైలో హ్యుండయ్ మోటార్ సేల్స్ 10న తగ్గి 43,973 యూనిట్లకు జారుకోగా.. టాటా మోటార్స్ మొత్తం అమ్మకాలు 12న క్షీణించి 39,521 యూనిట్లకు పడిపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా దేశీయ విక్రయాలు 20 శాతం వృద్ధితో 49,871 యూనిట్లకు పెరిగాయి. కంపెనీ యుటిలిటీ వాహనాలకు మార్కెట్లో అధిక డిమాండ్ నెలకొనడం ఇందుకు దోహదపడింది. కియా ఇండియా మొత్తం అమ్మకాలు 8 శాతం పెరిగి 22,135 యూనిట్లకు చేరుకోగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ అమ్మకాలు 3 శాతం పెరుగుదలతో 32,575 యూనిట్లకు, హోండా కార్ల మొత్తం విక్రయాలు 3న వృద్ధితో 7,524 యూనిట్లుగా నమోదయ్యాయి. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్స్ అమ్మకాలు మాత్రం ఏకంగా 46న పెరిగి 6,678 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహన విభాగంలో చాలా కంపెనీల అమ్మకాలు ఆశాజనకంగానే ఉన్నాయి. గత నెలలో హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ విక్రయాలు 4,66,331 యూనిట్లుగా నమోదుకాగా.. హీరో మోటోకార్ప్ సేల్స్ 4,12,397 యూనిట్లకు ఎగబాకాయి. టీవీఎస్ మోటార్ దేశీయ విక్రయాలు 21న వృద్ధితో 3,08,720 యూనిట్లకు చేరగా.. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు 25 శాతం పెరిగి 76,254 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశీయంగా బజాజ్ ఆటో టూవీలర్ సేల్స్ 18 శాతం తగ్గి 1,39,279 యూనిట్లకు పడిపోగా.. సుజుకీ మోటార్‌సైకిల్ అమ్మకాలు 96,029 యూనిట్లకు పరిమితమయ్యాయి.

## ఈ కాయలను ఎప్పుడైనా చూశారా..



మా మార్కెట్‌లో లేదా బయట బండ్లపై మనకు అప్పుడప్పుడు పలు చిత్రమైన పండ్లు దర్శనమిస్తుంటాయి. అలాంటి పండ్లు ఉంటాయని కూడా చాలా మందికి తెలియదు. అలాంటి వాటిల్లో వాక్కాయలు కూడా ఒకటి. వీటినే కరోండా పండ్లని కూడా పిలుస్తారు. ఇవి పులుపు, తీపి రుచుల్లో ఉంటాయి. మార్కెట్‌లో ఈ పండ్లను చాలా మంది చూసే ఉంటారు, కానీ ఇవే వాక్కాయలని చాలా మందికి తెలియదు. ఈ కాయలు పచ్చిగా ఉన్నప్పుడు కొందరు ఊరగాయ పచ్చడి కూడా పెడుతుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి వాక్కాయలు అంటే బాగా పరిచయం ఉంటుంది. అయితే ఈ కాయలు పండ్లుగా మారినప్పుడు తినాలి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. వాక్కాయలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ కాయలను తింటే పలు వ్యాధులు కూడా నయమవుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి..**

వాక్కాయల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో విటమిన్ ఎ కూడా అధికంగానే ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరచడంతోపాటు రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఈ కాయల్లో క్యాల్షియం, ఐరన్, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి అనేక శరీర జీవక్రియలు సక్రమంగా నిర్వహించ బడేందుకు సహాయం అందిస్తాయి. ఈ కాయలను తినడం వల్ల ఎముకలు పటిష్టంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు నిర్మాణమవుతాయి. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిల్లో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..**

వాక్కాయల్లో ఉండే విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. తరచూ ఈ కాయలను తింటుంటే సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో సుఖ విరేచనం అవుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలతో బాధపడుతున్నవారు ఈ కాయలను తింటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఈ కాయలు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి.

## రోజుకు అసలు ఎన్ని కప్పుల గ్రీన్ టీని తాగాలి..

### ఏ సమయంలో తాగితే మంచిది..?



ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ప్రస్తుతం చాలా మంది గ్రీన్ టీని సేవిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది గ్రీన్ టీని అధికంగా తాగుతుంటారు. చైనా సంప్రదాయ వైద్యంలోనూ గ్రీన్ టీని తాగమని సూచిస్తుంటారు. గ్రీన్ టీలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని రోజూ తాగడం వల్ల పలు వ్యాధులు సైతం నయమవుతాయి. అయితే గ్రీన్ టీ తాగుతాం, బాగానే ఉంటుంది, కానీ రోజుకు ఎన్ని కప్పులు తాగాలి, ఏ సమయంలో తాగాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గ్రీన్ టీ అనేది ఎవరి ఆరోగ్య స్థితిని బట్టి వారు తాగాల్సి ఉంటుంది. కొందరు ఎక్కువ కప్పులు తాగినా పెద్దగా ప్రభావం ఉండదు. కొందరు ఒక కప్పు కూడా తాగలేకపోతారు. కనుక అలాంటి వారు గ్రీన్ టీకి దూరంగా ఉండడమే మంచిది.

**3 కప్పుల వరకు..**

సాధారణంగా ఎవరైనా సరే రోజుకు 1 నుంచి 3 కప్పుల వరకు గ్రీన్ టీని తాగవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల గుండె పోటు రాకుండా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పలు అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు 3 కప్పుల వరకు గ్రీన్ టీని సేవిస్తుంటే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని తేలింది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఒక కప్పు గ్రీన్ టీలో సాధారణంగా 50 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ ఉంటుంది. అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ చెబుతున్న ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాములకు మించి కెఫీన్‌ను తీసుకోకూడదు. అంటే 8 కప్పుల వరకు గ్రీన్ టీ తాగవచ్చని అర్థం వస్తుంది. కానీ ఒక వ్యక్తి రోజుకు 8 కప్పుల వరకు గ్రీన్ టీని సేవించలేరు. కనుక 3 కప్పులకు పరిమితం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**ఈ సమయంలో అయితే..**




ఇక గ్రీన్ టీని రోజులో ఏ సమయంలో సేవించాలని కూడా చాలా మంది సందేహిస్తుంటారు. గ్రీన్ టీని ఆహారం తినడానికి 1 గంట ముందు లేదా గంట తరువాత తాగాలి. లేదంటే మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్, విటమిన్ సి వంటి పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. కనుక బ్రేక్ ఫాస్ట్ చేశాక గంట సేపు ఆగి తాగితే మంచిది. మధ్యాహ్నం లంచ్ అయ్యాక 1 గంట విరామం ఇచ్చి కూడా తాగవచ్చు. రాత్రి పూట మాత్రం సేవించకూడదు. ఇందులో ఉండే కెఫీన్ కారణంగా నిద్ర పట్టదు. రాత్రి పూట గ్రీన్ టీని తాగితే నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇలా గ్రీన్ టీని తాగితే అనేక లాభాలను పొందవచ్చు. గ్రీన్ టీని తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా చూస్తాయి.

**లాభాలు ఇవే..**

గ్రీన్ టీలో ఉండే కెఫీన్, ఎల్-థియానైన్ అనే అమైనో యాసిడ్ కారణంగా మెదడు ఉత్తేజంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నిద్ర మత్తు వదిలిపోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. గ్రీన్ టీని సేవించడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉంటే రోజూ గ్రీన్ టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. గ్రీన్ టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెరిగేలా చేస్తాయి. దీంతో ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా సైతం నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా గ్రీన్ టీతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది



కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా అలాంటి ఒత్తిడి ఉంది.

# నా రాముడు ఎప్పటికీ రామ్‌చరణే

మహావతార్ నరసింహ డైరెక్టర్ అశ్విని కుమార్ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై మహావతార్ సినిమాటిక్ యూనివర్స్నుంచి వచ్చిన తొలి మైథలాజికల్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచే అద్భుత రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం రెండో వీకెండ్‌లో మరింత కలెక్షన్స్ రాబడుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ పెద్ద ఎత్తున నమోదవుతుండటంతో, సినిమా హాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ విజయం నేపథ్యంలో దర్శకుడు అశ్విన్ కుమార్ కూడా చిత్రానికి మరింత బజ్ తీసుకొచ్చే భాగంగా పోస్ట్-రిలీజ్ ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇకపోతే, తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఈ ఫ్రాంచైజీలో లైవ్ యాక్షన్ ఫిల్మ్ తీసే అవకాశం వస్తే.. అందులో శ్రీరాముడిగా ఎవరిని తీసుకుంటారనే ప్రశ్నకు ఆయన నేరుగా రామ్‌చరణ్ పేరును చెప్పుకొచ్చాడు.

నిజానికి సోషల్ మీడియాలో ఇప్పటికే రామ్‌చరణ్‌కి శ్రీరాముడి పాత్రకు భారీ డిమాండ్ ఉంది. డైరెక్టర్ అశ్విన్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వాటికి మరింత అతన్ని ఇచ్చాయి. అయితే, దీనికి కారణం లేకపోలేదు.. ముఖ్యంగా ట్రిపుల్ ఆర్ చిత్రంలో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ చేసిన క్లైమాక్స్ విజువల్స్ చూసిన తర్వాత, అభిమానులు చరణ్ అచ్చం శ్రీరాముడిలా కనిపించారని అనేకమంది అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని ప్రేక్షకులలో కూడా ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను మరింత దగ్గరగా అనిపించారని భావిస్తున్నారు. ఇప్పటికే మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌కు పునాది పడిపోయిన నేపథ్యంలో.. రాబోయే కాలంలో ఇందులో లైవ్ యాక్షన్ ప్రాజెక్ట్స్ కూడా రానున్నాయన్న అంచనాలు ఉన్నాయి. అందులో భాగంగా రామ్‌చరణ్ శ్రీరాముడిగా కనిపించబోతున్నారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. కాకపోతే ఇది ఇప్పట్లో ఖరారయ్యే విషయం కాదు. కానీ, ఈ చర్చ మాత్రం సోషల్ మీడియాలో నాన్‌స్టాప్‌గా నడుస్తోంది. అభిమానుల ఆశలు, దర్శకుడి ఆసక్తికర అభిప్రాయంతో ఈ బజ్ మరింత పెరిగే అవకాశముంది. రాబోయే రోజుల్లో ఈ విషయంపై మరిన్ని అప్‌డేట్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఇకపోతే మహావతార్ నరసింహ సినిమా మరో మైలురాయిని చేరుకుంది. దేశంలోని యానిమేటెడ్ సినిమాల్లో చరిత్ర సృష్టించింది. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమా 8 రోజుల్లోనే రూ.60.5 కోట్లు-వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డు




నెలకొల్పిందని పేర్కొంది. 8 రోజుల్లోనే ఈ ఘనతను సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మరోవైపు అమెరికాలోనూ ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది.

# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి



చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

----------




# దూసుకుపోతున్న సైయారా మూవీ

సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు-వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కాపురంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.